సమస్యలన్నీ పరిష్కరిస్తాం..

- అన్ని వార్డుల్లో క్షేత్రస్థాయి పరిశీలన
- సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ సుజాత
- 'సాక్షి'ఫోన్ ఇన్‌కు విశేష స్పందన



సాక్షి ఫోన్ ఇన్

సత్తుపల్లిటౌన్: పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కె.సుజాత వెల్లడించారు. పారిశుద్ధ్యం, రహదారులు, డ్రెయినేజీలు తదితర అంశాలపై ప్రజల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లేందుకు 'సాక్షి'ఆధ్వర్యాన మంగళవారం ఫోన్ ఇన్ నిర్వహించగా పెద్దసంఖ్యలో ఫోన్లు చేశారు. ఈమేరకు సమస్యలను తెలుసుకున్న కమిషనర్ స్పందిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పట్టణంలోని నేతాజీ రోడ్డు, కల్పతరు రోడ్డు, లలితకుమారి ఆస్పత్రి రోడ్డు, అంబేద్కర్‌నగర్ ప్రాంతాల్లో కుక్కల బెడద.. కాకర్లపల్లి రోడ్డులో డ్రెయినేజీ కోసం తీసిన గోతులతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే, ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వ, పిచ్చిమొక్కలు పెరగటంతో దోమల బాధ ఎక్కువైందని ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కమిషనర్ ప్లాట్ల యజమానులకు నోటీసులు జారీ చేస్తామని, ఫాగింగ్ చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రశ్నల్లో కొన్ని, కమిషనర్ ఇచ్చిన సమాధానాలు ఇలా ఉన్నాయి.

- **మా ఇళ్ల దగ్గర క్రీడా ప్రాంగణం కోసం స్థలాన్ని శుభ్రం చేశారు. ఇప్పుడు చెత్తా చెదారంతో నిండిపోయింది. దోమలతో డెంగీ జ్వరాలు వస్తున్నాయి.**

– ఎం.సుమలత, కె.నిహారిక, జలగంనగర్

జవాబు : క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేయిస్తాం. స్థానికులు ఆ స్థలంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం.

- **కాకర్లపల్లి రోడ్డులోని విస్తార్ల ఫ్యాక్టరీ దగ్గర డ్రెయినేజీ కోసం గోతులు తవ్వి వదిలేశారు. చాలా రోజులు అవుతుంది. ఇబ్బంది పడుతున్నాం.**

– వంగా వెంకటేశ్వరరావు, కాకర్లపల్లి రోడ్డు

జ : వారం రోజుల్లో డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపడతాం.

- **ఫ్లై ఓవర్ నుంచి పార్క్ వరకు దుమ్ము బాగా లేస్తోంది. ఒక్కోసారి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు.**

– యు.రామకృష్ణ, సత్తుపల్లి

జ : డివైడర్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాం. ఆ తర్వాత రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేయిస్తాం.

- **మా వీధిలో దోమల మందు ఫాగింగ్ చేయలేదు. మెయిన్ రోడ్డులోనే చేశారు. ఇక్కడ దోమలు బాగా ఉండటం వల్ల వైరల్ జ్వరాలు వస్తున్నాయి. ఇకనైనా ఫాగింగ్ చేయించాలి.**

– కె.వినయ్, లెనిన్ రోడ్డు

జ : కొన్ని వార్డుల్లో దోమల మందు పిచికారీ పూర్తయింది. మిగతా వార్డుల్లో కూడా చేపడుతున్నాం.

- **జవహర్‌నగర్ కాలనీలో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి దోమలు ఎక్కువయ్యాయి.**

– కె.సుధాకర్, జవహర్‌నగర్, సత్తుపల్లి

జ : స్థలాలు శుభ్రం చేయించాలని యజమానులకు నోటీసులు ఇస్తాం.

- **మా వీధికి డ్రెయియినేజీ లేదు, రోడ్డు లేదు. మురుగునీరు ఇళ్ల ముందే నిలుస్తోంది. దీంతో దోమల పెరిగి చాలా మంది జ్వరాలు బారిన పడుతున్నారు.**

– ఎం.వెంకటేశ్వరరావు, గ్యాస్ గోదాం రోడ్డు

జ : పరిశీలించి డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

- **అంబేద్కర్‌నగర్, నేతాజీ రోడ్డుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. దోమలు కూడా బాగా ఉన్నాయి.**

– ఎస్.కే.యాకూబ్‌పాషా, కె.కల్యాణ్, సత్తుపల్లి

జ : మున్సిపల్ సిబ్బందిని పంపించి కుక్కలను పట్టిస్తాం.

- **వెంకటేశ్వర టాకీస్ రోడ్డులోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు బాగా పెరిగాయి. దోమలు, పాముల బాధతో ఇబ్బంది పడుతున్నాం. డ్రెయినేజీలు శుభ్రం చేయించండి.**

– జగన్మోహన్‌రావు, సత్తుపల్లి

జ : యజమానులతో మాట్లాడి శుభ్రం చేయిస్తాం.

- **ఎన్టీఆర్ కాలువ బ్రిడ్జిపై లైట్లు లేకపోవటంతో వల్ల రాత్రి వేళ ఇబ్బంది పడాల్సి వస్తోంది.**

– ఆర్.చందు, సత్తుపల్లి

జ : సోలార్ లైట్ల ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

- **కాలనీల చుట్టూ ఉన్న భారీ జామాయిల్ చెట్లు గాలి వీచినప్పుడు ఇళ్ల మీదకు వస్తున్నాయి. భయంగా ఉంటోంది. వీటిని తొలగించండి.**

– కె.కుమారి, ద్వారకాపురి కాలనీ

జ : అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

క్లుప్తంగా

పోస్టర్లు ఆవిష్కరణ

కల్లూరు/చింతకాని! హైదరాబాద్‌లో అక్టోబర్ 6,7,8 తేదీల్లో జరిగే ఫొటోగ్రాఫర్ల ఎక్స్‌పో పోస్టర్లను మంగళవారం మండల ఫొటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సై పి.రఘు, చింతకానిలోని నాగులవంచ గ్రామంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ వంకాయలపాటి లచ్చయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మద్రేల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి రోజ్‌వేణు, ఉపాధ్యక్షుడు రావూరి రవి, ప్రచార కార్యదర్శి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, హబీబ్, రాంబాబు, కృష్ణ, రాంబాబు, వంశీ, ఫొటోగ్రఫీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీను, కోశాధికారి అప్పయ్య, మాజీ మండల అధ్యక్షుడు నవీన్, సభ్యులు బాబు, సైదులు, అనీల్, వినోద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

వైరా: కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని లీడర్షిప్ డెవలప్‌మెంట్ మిషన్ (ఎల్‌డీఎం) నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనీల్ కుమార్ అన్నారు. వైరాలోని శబరి గార్డెన్స్‌లో మంగళవారం వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల ఎల్‌డీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటుగా ఎల్‌డీఎం ఖమ్మం జిల్లా చైర్మన్ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ మద్దినేని రమేష్, ఎస్‌టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాందాస్ నాయక్, బానోత్ బాలాజీ నాయక్, వడ్డె నారాయణరావు, పాలకుర్తి నాగేశ్వరరావు, దాసరి దానియేలు, దొబ్బల సౌజన్య శీలం వెంకటనర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ వితరణ

పెనుబల్లి: మండలంలోని పాతకారాయిగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు గంపా సోమయ్యకు జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళవారం ట్రై సైకిల్ వితరణగా అందజేశారు. సోమయ్య ఇబ్బందిని సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ట్రస్ట్‌కు తెలపడంతో.. నిర్వాహకురాలు జోనబోయిన అన్నపూర్ణ రూ.10 వేలు విలువైన ట్రైసైకిల్‌ను అందించింది. కార్యక్రమంలో గద్దె వెంకటేశ్వరరావు, కమలాకర్‌రావు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ముదిగొండ: మండలంలోని బాణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మేడేపల్లిలో జోనల్ స్థాయి పాఠశాలల క్రీడల పోటీల్లో కబడ్డీ, ఖోఖో వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమ, ఉపసర్పంచ్ రామారావు, ఎస్ఎంసీ చైర్మన్ సామ్యేల్ పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

మధిర: మండలంలోని ఆత్కూరు ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులకు అన్నదానం చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త గద్దం రమేష్, జ్యోతి దంపతుల కుమారుడు నరసింహనాయుడు (బంటి) పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గద్దం రమేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరపు జితేశ్వర్, అంకె రవిబాబు, డాలు కృష్ణ పాల్గొన్నారు.

సూచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బోనకల్: ప్రపంచ దేశాలు అభివృద్ధి చెందాలంటే ఐక్యరాజ్య సమితి సూచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని హెచ్ఆర్సీ క్లబ్ విద్యార్థులు అన్నారు. మండలంలోని గోవిందాపురం పాఠశాలలో పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ స్వచ్ఛంద సంస్థ 8వ వార్షికోత్సవంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితి సూచించిన 17 లక్ష్యాలను గురించి మాట్లాడారు. పేదరిక నిర్మూలన, అందరికీ విద్య, వైద్యం, లింగబేధం లేకుండా సమాజాన్ని నిర్మించడం, ప్రపంచ శాంతి వంటి అంశాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పారా జిల్లా కోఆర్డినేటర్ సౌజన్య, ఉదయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

తల్లాడ: అక్టోబర్ 5న మహిళా సమస్యలపై ఢిల్లీలో జరిగే ధార్నాను విజయవంతం చేయాలని మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న జీపుజాత మంగళవారం కలకొడిమ, కుర్నవల్లి గ్రామాలకు చేరింది. మండలంలో శీలం పకీరమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, రేషన్ షాపుల్లో 16 రకాల వస్తువులను ఇవ్వాలని తెలిపారు. చట్ట సభలో 33 శాత రిజర్వేషన్‌లను తక్షణమే అమలు చేయాలని, మహిళలపై దాడులను అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో తెనాలి కృష్ణమ్మ, గురవమ్మ, తుపాకుల లక్ష్మి, కళావతి, జమలమ్మ, కౌసల్య పాల్గొన్నారు.

'ఆశ'ల సమస్యలు పరిష్కరించాలి



వైరా: సంఘీభావం తెలుపుతున్న సీఐటీయూ, రైతు సంఘం నాయకులు

వైరా/కల్లూరు/తల్లాడ: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమల విఠల్, రైతు సంఘం జిల్లా జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ.. ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆయన సీఐటీయూ జిల్లా నాయకుడు తోట నాగేశ్వరరావు, అనుమోలు రామారావులతో కలిసి సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమాలల్లో ఆశా కార్యకర్తలు శైలజ, రేణుక, దీప, హిమాంబీ, మహేశ్వరి, విజయ, గీత, స్వాతి, ప్రమీల, లలిత, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు గద్దల సమాధానం, కె.ప్రభావతి, ఎం.తులసి, కె.సుగుణ, పి.వసంత, ఎ.జమలమ్మ, నాయకులు రామలింగేశ్వరరావు, మస్తాన్, బిక్షం, ఆశ వర్కర్ల సంఘం మండల కార్యదర్శి రాణి పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి



పోషణ మాసం ఉత్సవాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ లత

మధిర: గర్భిణులు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత తెలిపారు. మధిర ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి అంగన్‌వాడీ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. దేశ భక్తిని చాటేందుకు జెండా వందనం, మట్టి ప్రతిజ్ఞ, స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ, పోషకాహార గేమ్స్ తదితర కార్యక్రమాలు చేపట్టారు. గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. మిల్లెట్స్‌తో తయారు చేసిన ఆహార పదార్థాలను వర్షపు నీరు నిల్వ ఉంచుకునేందుకు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఫిట్ మోడల్ తయారుచేసి ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. పెరటి తోటల పెంపకం ఆకర్షణీయంగా ఉంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లలిత, దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పృథ్వీరాజ్ నాయక్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, దెందుకూరు, మహదేవపురం, ఇల్లూరు గ్రామాల పరిధిలోని తల్లులు, యుక్త వయసు బాలికలు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి



రోడ్డు ఊడుస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు, విద్యార్థినులు

కొణిజర్ల: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జెస్సీ సునీత, డాక్టర్ చైతన్యలు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పల్లిపాడులో స్థానికులు, అశ్వారావుపేట వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత సీజన్ దృష్ట్యా రోగాల ప్రబల్లే అవకాశమున్నందున జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండలాల్లోని పలు కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటం, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు.. తెలంగాణా సాయుధ పోరాటంలో ఐలమ్మ అందించిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్, తదితరులు



తల్లాడ: ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీఓ శ్రీదేవి, తదితరులు



సత్తుపల్లి: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



సత్తుపల్లిరూరల్: గంగారం 15వ బెటాలియన్‌లో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమాండెంట్ పి.వెంకట్రారాములు



ఎర్రుపాలెం: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు

లడ్డు వేలం రూ.20 వేలు

కారేపల్లి: మండలంలోని సీతారాంపురం బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం నిర్వహించిన లడ్డు వేలంపాటలో.. అదే గ్రామానికి చెందిన సుడిగాలి శరత్‌బాబు రూ.20 వేలకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వీసం నాగరాజు, ఎం హరీష్, పి ప్రశాంత్, టి జగదీష్, ఎస్ ప్రశాంత్, జి వినోద్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సంఘీభావం

కల్లూరురూరల్: కల్లూరులోని అంగన్‌వాడీ సమ్మె శిబిరాన్ని ఏఐటీయూసీ అంగన్‌వాడీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సీహెచ్ సీతా మహాలక్ష్మి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 16 రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం స్పందించకపోవటం దారుణమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, కరుణ్‌కుమారి పాల్గొన్నారు.

బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

చింతకాని: మండలంలోని సీతంపేట, చినమండవ గ్రామాలకు బస్సు సర్వీసును పునరుద్ధరించాలని సీతంపేట గ్రామసర్పంచ్ నారపోగు కొండలరావు తెలిపారు. మంగళవారం సీతంపేటలో ఖమ్మం డిపో ఆర్టీసీ అధికారి వెంకటేశ్వర్లు గ్రామప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో చినమండవ ఎంపీటీసీ నారపోగు యాకోబు, వార్డు సభ్యులు హుస్సేన్, గ్రామపెద్దలు రాంబాబు, సతీష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వారబందీ ఎత్తివేయాలి

వైరా: వైరా రిజర్వాయర్ నుంచి వివిధ గ్రామాలకు సరఫరా అవుతున్న సాగునీరు వారబందీ లేకుండా సరఫరా చేయాలని కోరుతూ మంగళవారం సీపీఐ మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ యర్రా బాబు మాట్లాడుతూ.. వారబందీ విధానం వల్ల ఆయకట్టు చివరి భూముల రైతులు పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఎరువులు, పురుగుమందుల ఖర్చులు పెరిగిపోయి రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. ఈ తరుణంలో నీళ్ల లేక పంటలు ఎండిపోతే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి యామాల గోపాలరావు, నాయకులు షేక్ షరీఫ్, బండారుపల్లి ముత్తయ్య, కొండా రామకృష్ణ, గారపాటి అశోక్, శ్రీమంత్ తదితరులు పాల్గొన్నారు.

వైరా ఏఎంసీ వైస్ చైర్మన్‌కు సన్మానం

తల్లాడ: వరుసగా మూడో సారి వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన దూపాటి భద్రరాజును మంగళవారం బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. భద్రరాజుకు పూల మాలలు, శాలువాలతో సన్మానం చేశారు. మూడో సారి భద్రరాజును వైస్ చైర్మన్‌గా తల్లాడకు చెందిన జవ్వాజి సుబ్బారావు, నూతనకల్‌కు చెందిన నాయుడు శ్రీనివాసరావును డైరెక్టర్లు నియమకానికి కృషి చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీరమోహన్‌రెడ్డి, జీవీఆర్, జోన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వెంకటి, రాజశేఖర్‌రెడ్డి, నాగులు, శ్రీను, రఘు, రంగరావు పాల్గొన్నారు.

గణేష్ మండపాల్లో అన్నదానం



బోనకల్: రావినూతలలో అన్నదానం చేస్తున్న జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్



సత్తుపల్లి : శ్రీ ప్రసన్న గణపతిని దర్శించుకున్న తుమ్మల నాగేశ్వరరావు, డాక్టర్ రాగమయి



మధిర: అన్నదానం చేస్తున్న గద్దం జ్యోతి, రమేష్ దంపతులు

మధిర/బోనకల్/మధిరరూరల్/ఎర్రుపాలెం/ముదిగొండ/కల్లూరురూరల్: గణనాథుల ఉత్సవాల సందర్భంగా బోనకల్ మండలంలోని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మధిరలో గద్దం జ్యోతి రమేష్ దంపతులు, రూరల్ మండలంలో ఎస్సై ఎండీ రఫీ, ఎర్రుపాలెంలోని తెల్లపాలెం గ్రామంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ముదిగొండలోని వల్లభిలో భక్త రామదాసు స్వచ్ఛంద సేవాసమితి ఆధ్వర్యంలో, బాణాపురంలోని వినాయకుడి విగ్రహం వద్ద ఆత్మకూరి ఉపేందర్ ఆధ్వర్యంలో, కల్లూరు మండలంలోని బోడిమెల్ల, పెద్దకోరుకొండి, వెన్నవెల్లిలో.. కాంగ్రెస్ నాయకుడు కొండూరి సుధాకర్ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలల్లో ఎంపీపీ దేవరకొండ శిరీష, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పంబి సాంబశివరావులు, సర్పంచ్‌ల సంఘం మండల కమిటీ అధ్యక్షుడు మొగిలి అప్పారావు, స్థానిక సర్పంచ్ రామకృష్ణ, నాయకులు దేవరకొండ చిరంజీవి, ఆవుల ముత్తయ్య, దేవరకొండ రవి, మల్లారపు బాలాజీ, పుల్లయ్య, గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి పెద్దనాగిరెడ్డి, సర్పంచ్ పోట్ల కృష్ణకుమారి, ఎంపీటీసీ రోజాని, రైతుబంధు సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, పురోహితులు గుంటూరు పద్మనాభాచార్యులు, ఆత్మకూరి ఉపేందర్, కల్యాణం రాంబాబు, రవి, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, లోకేష్, అభిలాష్, మైబూ, భాస్కర్, సురేష్, సైదులు, నేపాల్, రామకృష్ణ, కృష్ణారెడ్డి, భద్రయ్య, నాగరాజు, గ్రామ పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సత్తుపల్లిటౌన్: వాసవీ గణపతికి 256 రకాలతో.. మహానైవేద్యం



ముదిగొండ: బాణాపురంలో..

సత్తుపల్లి/సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్/తల్లాడ: సత్తుపల్లి మండలం, పట్టణాలలో మంగళవారం గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యాన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డాక్టర్ రాగమయి గణేష్ విగ్రహాన్ని సందర్శించి పూజలు జరుపుకున్నారు. గంగారం 15వ బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలలో మహా అన్నదాన కార్యక్రమంలో కమాండెంట్ పి.వెంకట్‌రాములు ప్రారంభించారు. సత్తుపల్లిలోని వాసవీ గణపతికి 256 రకాలతో మహా నేవేద్యం నిర్వహించారు. అదే విధంగా తల్లాడలోని మల్సూర్ తండాలో అభయాంజనేయ కమిటీ ఆధ్వర్యంలో, నూతనకల్‌లో సీతారామ లక్ష్మణ దేవాలయం వద్ద సర్పంచ్ శ్రీనివాసరావు అన్నదానం చేశారు.



సత్తుపల్లిరూరల్: అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కె.మహేష్

పీఆర్‌టీయూ కృషితోనే పదోన్నతులు, బదిలీలు



శుభాకాంక్షలు చెబుతున్న పీఆర్‌టీయూ బాధ్యులు

మధిరరూరల్: పీఆర్‌టీయూ కృషితోనే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ సాధ్యమైందని ఆ యూనియన్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ పదోన్నతుల్లో భాగంగా మధిర మండలంలోని హైస్కూల్స్‌లో పీజీహెచ్ఎంలుగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను మంగళవారం యూనియన్ మండలశాఖ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగళి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్, పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ కృషితో ఎప్పటికప్పుడు విద్యాశాఖ మంత్రి, విద్యాశాఖ ఉన్నతాధికారులను కలిసి ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల్లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. పండిట్, పీఈటీల కోర్టు తీర్పు త్వరతగతిన వచ్చి ఈ షెడ్యూల్‌లోనే వారికి కూడా పదోన్నతులు రావడానికి తమ యూనియన్ రాష్ట్ర నాయకత్వం బార్ కౌన్సిల్‌తో సంప్రదింపులు జరుపుతుందన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో యూనియన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్‌వి రవికుమార్, జి.కిరణ్ కుమార్, శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, మర్రి కృష్ణయ్య, సంగారావు, తెల్లమేకల శ్రీనివాసరావు, రమణ, వీరయ్య, మదన్మోహన్ రెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కేశవులు ఉన్నారు.

సమాజ హితాన్ని కోరేదే సాహిత్యం..



మల్లికా రమణీయం పుస్తకావిష్కరణ చేస్తున్న ప్రసాద్‌బాబు, తదితరులు

సత్తుపల్లిటౌన్: కవులు, రచయితలు సమాజ హితాన్ని కోరే తమ రచనలు చేస్తారని ప్రముఖ కవి నంది అవార్డు గ్రహీత హెచ్‌వీఎల్ ప్రసాద్‌బాబు అన్నారు. స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం ఆర్‌వీ రమణమూర్తి, పీవీఎస్ మల్లికార్జున్‌రావులు రచించిన 'మల్లికా రమణీయం'పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పానెం రామచంద్రరావు, ప్రొఫెసర్ డాక్టర్ మాధవి, ఎ.శేషగిరిరావు, బి.కృష్ణయ్య, బద్రూద్దీన్, రాంబాబు, రమణారావు, కృష్ణార్జున్, సృజన నిర్వాహకులు గట్టే వాసు, జి.రామకృష్ణ, బి.మధుసూదన్‌రాజు, పి.నాగేశ్వరరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ ఉత్సవాలు



విద్యార్థులకు బహుమతులు అందజేసిన దృశ్యం

కల్లూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా ఎన్ఎస్ఎస్ ఉత్సవాలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా కళాశాలలో వివిధ అంశాలలో సాంస్కృతిక, వ్యాసరచన, రంగోలి, పోస్టర్ పెయింటింగ్, జానపద నృత్యాలు, నృత్య పోటీలు అలరించాయి. అదే విధంగా కళాశాలలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఎన్ఎస్ఎస్ పీఓ ఎస్‌కే అతహార్ అలీ సమక్షంలో.. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కుతుంబాక శ్రీనివాసరావు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తిరుపతిరావు, ప్రమీల, శ్రీనివాసరావు, కోట కిరణ్‌కుమార్, వరలక్ష్మి, జేవీసీ ప్రసన్న, వీరభద్రం, శ్రీరాములు, జ్యోతి, పుల్లారావు, రాము, సన పాల్గొన్నారు.

జమలాపురం ఆలయ సూపరింటెండెంట్‌గా విజయకుమారి

ఎర్రుపాలెం: తెలంగాణా తిరుపతి జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ సూపరింటెండెంట్‌గా కె.విజయకుమారి బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఇదే ఆలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తుండగా పదోన్నతి లభించింది. దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు పదోన్నతి ఆర్డర్‌ను ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ రెంటాల సమత, ఈఓ కె.జగన్మోహన్‌రావులు విజయకుమారికి అందచేసి శాలువలతో సత్కరించారు. పదోన్నతి పొందిన విజయకుమారి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సేవలందిస్తామని తెలిపారు.



విజయకుమారికి ఉత్తర్వులు అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ సమత, ఈఓ జగన్మోహన్‌రావు